క్లుప్తంగా

వృథాగా తాగునీరు



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని యూనియన్ బ్యాంకు ఎదురుగా పైపులైన్ లీకేజీ వల్ల నెల రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది. నీరు ప్రధాన రహదారిపైకి రావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు నాలుగు బాటల వద్ద నల్లా నీరు లీకేజీ అవుతోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పైపులైన్ లీకేజీని సరిచేసి నల్లా నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



వర్ధన్నపేట : జూలై 3న గురుపౌర్ణమి(గురువారం) సందర్భంగా వర్ధన్నపేట పట్టణంలోని సద్గురు శ్రీసాయి బాబా సృష్టి ప్రఖ్యాత యోగా నిలయ మందిరంలో 'గురు పౌర్ణమి ప్రచార పత్రిక'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు పూర్ణిమ పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బూత్ కమిటీలతోనే పార్టీ బలోపేతం



వర్ధన్నపేట : బూత్ ఇన్‌చార్జులు ఆయా కమిటీలను పటిష్ట పరిస్తేనే పార్టీ బలపడుతుందని బీజేపీ విస్తారక్ నగ్గలపాటి శ్రీనివాసులు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో వారంరోజుల పాటు శిక్షణ పొందిన శ్రీనివాసులు 'మేరా బూత్ సబ్సే మజ్బూత్' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మండలంలోని ఇల్లంద గ్రామానికి శ్రీనివాసులు చేరుకోగా ఆయనకు పార్టీ మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. వర్ధన్నపేట మండలంలో ప్రతి బూత్‌ను సందర్శించి బూత్ కమిటీలను పునఃపరిశీలన చేస్తూ పటిష్టం చేయడంలో క్రియాశీలకంగా పని చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కక్ర సోమిరెడ్డి, తాళ్లపెల్లి కృష్ణమూర్తి, సింధం శ్రీనివాస్, న్యాలం సాయిలు, బూడిద రమేష్, లక్‌పతి, శ్రీరాముల సంపత్, ఎలిషాల రాకేష్, శంకర్‌నాయక్, మెరుగు రామ్, ప్రశాంత్, పరకాల బాబు, నాంపెల్లి శ్రీనివాస్, సాతుపెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహ ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు



ఐనవోలు : మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీలక్ష్మీనృసింహ ఆలయంలో గురువారం స్వాతి నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. స్వాతి నక్షత్రంతో పాటు విష్ణుమూర్తి యోగ నిద్రలోకి వెళ్లే శయన (తొలి) ఏకాదశి కలిసి రావడంతో అర్చకులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మి, నరసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి, వేంకటేశ్వర స్వాముల ఉత్సవ మూర్తులకు కల్యాణం జరిపించారు. కల్యాణ దాతగా మార్నేని లక్ష్మణ్‌రావు-యాదలక్ష్మి దంపతులు వ్యవహరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు-సువర్ణ దంపతులు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ, సర్పంచ్ కంజర్ల రమేష్, మండల రైతుబంధు కన్వీనర్ మునిగాల సంపత్, కమిటీ సభ్యుడు తాడెం మోహన్, అరూరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'చలో పరకాల'

ఐనవోలు : పరకాల నియోజకవర్గంలో నిర్వహించే సన్నాహక సభకు తరలిరావాలని ఎంఎస్‌పీ ఇన్‌చార్జ్ కట్కూరి ప్రవీణ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ ఫంక్షన్ హాల్‌లో బరిగల వెంకటస్వామి ఆధ్వర్యంలో ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై చలో పరకాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం జూలైలో జరుగు చలో హైదరాబాద్ విజయవంతం చేయడంలో భాగంగా నేడు పరకాలలో సన్నాహక సభ ఏర్పాటు చేశారన్నారు. ఎస్సీల వర్గీకరణ జరిగితేనే మాదిగలకు, ఉప కులాలకు భవిష్యత్ ఉంటుందన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ప్రతి మాదిగ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గోలి సుధాకర్, చాతల్ల శివ, వేణు, కొమారి, ఐలయ్య, శ్రీని, చింటు తదితరులు పాల్గొన్నారు.



సంగెం: చింతలపల్లి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నర్సంపేట: బక్రీద్ వేడుకలో ముస్లింలు



గీసుకొండ: జాన్‌పాక ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

జిల్లావ్యాప్తంగా ఆయా మండల్లాలోని గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబాకర్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ముస్లింలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖానాపురం: బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది, ముస్లింలు



రాయపర్తి: ఈద్గా వద్ద..



పర్వతగిరిలో..



వర్ధన్నపేట: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



గీసుకొండ: శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లింలు



నల్లబెల్లి: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలి



అవగాహన కల్పిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి

ఖానాపురం : రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం యువతతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విజ్ పోటీలతో యువతలో దాగి ఉన్న ప్రతిభ బయటకు తీయడానికి దోహదపడుతుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చే వారికి స్కూటీ, లాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌తో పాటు 40 ప్రత్యేక బహుమతులు ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని యువతీ, యువకులు అధికా సంఖ్యలో పాల్గొనాలన్నారు. 76618 99899 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చిన తర్వాత రిఫరల్ కోడ్ నమోదు చేసి హాల్‌టికెట్ పొందాలన్నారు. జూలై 2న 60 ప్రశ్నలకు 60 నిమిషాల్లో క్విజ్ పరీక్ష రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ



పర్వతగిరి : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన నీల పద్మ ఇటీవల గుండెపోటుతో, అలాగే బూర్గుమల్ల గ్రామానికి చెందిన టాకుర్ ఉపాన్ బాయ్, రాంపల్లి చెన్నయ్యలు ఇటీవల మృతి చెందారు. కాగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీపీ లూనావత్ కమలపంతులు, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు, గొర్రె దేవేందర్, సర్పంచ్ తౌటి దేవేందర్, జితేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

● ఎమ్మెల్యే అరూరి రమేశ్

వర్ధన్నపేట : పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. వర్ధన్నపేట పట్టణ పరిధిలోని రుక్కితండాకు చెందిన బానోత్ కమ్లీ అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.ఒక లక్ష చెక్కును గురువారం స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే అరూరి రమేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. గత పాలకుల వివక్షకు గురైన తెలంగాణ వాసులు నేడు ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, పూజారి సుజాత రఘు, పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పర్వతగిరి : పేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన సోములు, బూర్గుమల్ల గ్రామానికి చెందిన ఐలమ్మ, దేవమ్మకు మంజూరైన రూ.62 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమలపంతులు, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, సర్పంచ్ తౌటి దేవేందర్, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గంగాభవానికి ఎమ్మెల్యే పూజలు

పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో యాదవ కులస్తులు గురువారం గంగాభవాని ఉత్సవాలు జరుపుకున్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందజేశారు.

'వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

గూడూరు : బీఆర్ఎస్, కేసీఆర్ పాలనకు మంగళం పాడితే వచ్చేది తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలంతా కాంగ్రెస్‌కు అండగా ఉన్నారని నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని మట్టెవాడ శివారు దట్టమైన అడవిలోని దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు తమ బాధను నాయకులకు వెలిబుచ్చారు. వర్షాకాలం మూడు నెలలు తమ బాధ వర్ణనాతీమని, తమను పట్టించుకునే వారుండరని, సరిపోను వస్తువులన్నీ ఇపుడిపుడే కొనుగోలు చేసుకొని వస్తున్నామని తెలిపారు. దీంతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొదలు చేసేది దొరవారితిమ్మాపురం గ్రామానికి రహదారి ఏర్పాటేనని, ఆ తర్వాత ఇండ్లు లేని వారికి ఇండ్లు, మౌలి క వసతులు కల్పిస్తామని తెలిపారు. నాయకులు వీరస్వామి, వెంకన్నయాదవ్, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సాయిచంద్ మృతి తీరని లోటు

నర్సంపేట : ఉద్యమకారుడు, పాటల లెజెండ్ సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందడం తెలంగాణ గొంతుకకు తీరని లోటని నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, సీనియర్ నాయకుడు గుంటి కిషన్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద గురువారం సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం ప్రకటించారు. డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నల్ల భారతి, గోనె యువరాజు, నాగిశెట్టి ప్రసాద్, భద్రన్న, కళాకారులు తాళ్ల సునీల్, యోచన, నెల్లుట్ల సుమన్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బరిగెల రవీందర్, శీలం రాజు, కిషన్, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల నివాళి

గాయకుడు, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్ మృతి సాంస్కృతిక రంగానికి తీరని లోటని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చంద్రన్న అన్నారు. పట్టణంలో గురువారం సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ సాయిచంద్ పీడీఎస్‌యూ ఉద్యమం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, డివిజన్ నాయకులు జవహర్‌లాల్, మనోహరాచారి, రాజేందర్, లాక్య, బాలరాజు, సుమన్ పాల్గొన్నారు.

సాయిచంద్ మృతికి సంతాపం

నర్సంపేట రూరల్ : తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతిచెందడంతో లక్నెపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొడారి రవి, లక్నెపల్లి సర్పంచ్ గోడిశాల రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

సాయిచంద్ లేని లోటు తీరనిది

వర్ధన్నపేట : తెలంగాణ ఉద్యమ కారుడు, గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ నివాళులర్పించారు. కార్యక్రమంలో కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, తూల్ల కుమారస్వామి, పులి శ్రీనివాస్, కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, నాయకులు సిలువేరు కుమారస్వామి, మాడిశెట్టి లక్ష్మణ్, వసంతనాయక్, పూజారి రఘు, కొండేటి శ్రీను, కొండేటి సంపత్, ఎలికట్టె యాకయ్య, హన్మకొండ సుధాకర్, కంజర్ల రవికుమార్, కొండేటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నివాళి

నల్లబెల్లి : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందడంతో తెలంగాణ ఉద్యమ కారుల ఆకలి కేకల ఫోరం నల్లబెల్లి మండల అధ్యక్షుడు బొట్ల పవన్ గురువారం సంతాపం ప్రకటించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వేముల రాజు, బత్తిని మల్లయ్య, ఎన్నమల నర్సయ్య, మాలోత్ సమ్మఖ నాయక్, కోల లింగయ్య, వట్లూరు సత్యం, నంగునూరి మల్లాచారి, సదయ్య, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ ఆకస్మిక మృతి పట్ల గురువారం పలువురు తీవ్ర సంతాపం తెలియజేశారు. సర్పంచ్ గుండేటి బాబు, ఉప సర్పంచ్ కక్కెర్ల శరత్, నాయకులు కోదూరి సదయ్య, గుండేటి కోర్నెలు పాల్గొన్నారు.

అక్కల్‌చెడలో..

చెన్నారావుపేట : పాటల లెజెండ్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ వేద సాయిచంద్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని తెలంగాణ సాంస్కృతిక సారథి కవి, గాయకుడు పడిదం రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నివాళులర్పించారు. ముత్యం యాకయ్య, కేశబోయిన సారయ్య, పులిశేరు రాజేందర్, పడిదం మౌనిక, కవిత, లక్ష్మి, సరోజన, రజిని, పద్మ, సుభద్ర ఉన్నారు.



నర్సంపేట : సాయిచంద్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వర్ధన్నపేటలో..



నర్సంపేట: నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



నల్లబెల్లి: నివాళులర్పిస్తున్న బొట్ల పవన్



సంగెంలో..



చెన్నారావుపేటలో నివాళులర్పిస్తున్న రాజేందర్

గొల్లకురుమలకు అండగా ఉంటా..

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

దుగ్గొండి : బీరన్న తన ఆరాధ్య దైవమని, గొల్లకురుమలకు నిరంతరం అండగా ఉంటానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గిర్నిబావిలో బీరన్న బోనాలను గురువారం వైభవంగా నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వయంగా బోనం ఎత్తుకుని మహిళలతో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తాను చిన్నప్పుడు గొల్లకురుమలతో కలిసి బీరన్న బోనాలకు వెళ్లేవాడినని గుర్తుచేశారు. నియోజకవర్గంలో బీరన్న ఆలయాల నిర్మాణం కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చానని పేర్కొన్నారు. గిర్నిబావిలో ఆలయ నిర్మాణం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, కురుమలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ కాట్ల కోమల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, కురుమ కులస్తులు లింగయ్య, బండారి రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ బుడిగొండ సతీష్, చాపలబండ ఎంపీటీసీ పిండి కుమారస్వామి, మద్రిపల్లి సర్పంచ్ ఇట్టబోయిన స్వామి, గొల్లకురుమ సంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజు, తొగర్రాయి సర్పంచ్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప బోనాలు

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో బీరన్న బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గొల్ల, కురుమలు బోనాలతో వెళ్లి బీరన్నకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బోనమెత్తారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..

మండలంలోని ధర్మరావుపేటలో నిర్వహించిన బీరన్న బోనాల పండుగలో బీఆర్ఎస్ నాయకులు గురువారం పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, సర్పంచ్ గొర్రె వెన్ను శృతిపూర్ణచందర్‌లతో పాటు కురుమ కులస్తులు రమేష్, చేరాలు, సుధాకర్, లింగయ్య, కృష్ణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



గిర్నిబావిలో బీరన్న బోనమెత్తిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తదితరులు

బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట : బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని మాధవనగర్, ఎల్లాయగూడెం, చెరువుకొమ్ము తండా, పదహారు చింతల తండా, నక్కలగుట్ట తండా, బోడ మాణిక్యం తండాలలో బుధవారం రాత్రి హాథ్ సే హాథ్ జోడోయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మంగళహారతులతో స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. పాదయాత్రలో ప్రజలతో మాట్లాడుతూ.. సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నాటకలో వచ్చిన ఫలితాలు తెలంగాణలో సునామీగా వస్తుందన్నారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తానని మోసం చేసిన కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. మంత్రి కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలవడంతో దొందు దొందేనని స్పష్టమైందన్నారు. భారత్ జోడో యాత్రకు భయపడి రాహుల్‌గాంధీ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయించాడన్నారు. కాంగ్రెస్‌ను లేకుండా చేయడమే బీఆర్ఎస్, బీజేపీ రహస్య ఒప్పందమని విమర్శించారు. రుణమాఫీతో పాటు అనేక సంక్షేమ ఫలాలు అందిస్తుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం నాయకులు పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక్, ఓర్సు తిరుపతి, సాంబయ్య, మంచాల సదయ్య, సిద్దన రమేష్, అమిరొద్దీన్, రమాబాయి బైబూసింగ్, భూక్యా మోహన్‌నాయక్, ధన్‌సింగ్, కనకమల్లు, రమేష్, సర్సు, రాందాస్, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



జోడో యాత్రలో దొంతి మాధవరెడ్డి తదితరులు

బోర్ పనులు ప్రారంభం



వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కోసం గురువారం బోరు బావి పనులను పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో కుల పెద్దలు బచ్చలి వీరస్వామి, తాళ్లపెల్లి యాదగిరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి ఆలయంలో నీటిసౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే రమేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సొంత ఖర్చులతో బోరుబావి తవ్వకానికి విరాళం అందించారన్నారు. అరూరి రమేష్‌కు ముదిరాజ్‌లు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.